www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 5, మే 2025
పేజీలు: 04



## మాజీ మార్కెట్ చైర్మన్ కేజీ మూర్తి సతీమణి అనారోగ్యంతో మృతి

3

# గ్రామ దేవతల పండుగ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి







వివరాలు 2వ పేజీలో..

# చత్తీస్‌గఢ్‌లో ఫోరెన్సిక్ వైద్య విద్యార్థి ఆత్మహత్య

- రాయపూర్ ఎయిమ్స్‌లో ఫోరెన్సిక్ రెండో సంవత్సరం చదువుతున్న రవికుమార్ యాదవ్
- మృతదేహాన్ని చూసేందుకు ససేమిరా అన్న పోలీసులు, వైద్యులు
- పోస్టుమార్టంలోనూ నిర్లక్ష్యం ప్రదర్శించిన యంత్రాంగం
- ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో ఆగమేఘాల మీద కదిలిన చత్తీస్గఢ్ రాష్ట్ర యంత్రాంగం
- పుట్టెడు దుఃఖంలో సాయం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి తల్లిదండ్రుల కృతజ్ఞతలు



చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయపూర్ ఎయిమ్స్ (ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్)లో ఫోరెన్సిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వనపర్తికి చెందిన విద్యార్థి రవి కుమార్ యాదవ్ శనివారం ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చిరు ఉద్యోగిగా విధులు నిర్వహించే ఏషమోని రాములు కుమారు డు రవి కుమార్ యాదవ్ రెండేళ్ల క్రితం రాయపూర్ ఎయిమ్స్ లో చదువుకునేందుకు వెళ్లి అక్కడే అద్దె నివాసంలో ఉంటూ కళాశాల లో విద్యనభ్యసిస్తూ ఉన్నాడు. ప్రేమ వ్యవహారమో, ఇతర కారణా లేంటో తెలియదు కానీ నివాసం ఉంటున్న ఇంట్లో ఆత్మహత్య చేసు కుని ప్రాణాలు వదిలాడు. ఈ విషయం ఫోరెన్సిక్ కళాశాల నుండి తల్లిదండ్రులకు సమాచారం అందడంతో వారు గుండెలు బాదు కుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.

వివరాలు 3వ పేజీలో..









# గ్రామ దేవతల పండుగ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి ఝూన్సీరెడ్డి

**దేవురుప్పుల, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 4:**

ఆదివారం మండలంలోని కడవెండి గ్రామంలో ఘనంగా నిర్వహించిన గంగాదేవి-కాటమరాజుల కళ్యాణ మహోత్సవంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝూన్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఆధ్వర్యంలో పండుగను సంప్రదాయ పూర్వకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతల పూజలు, ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినా యి. కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పండుగలు మన సంప్రదాయాలను పదిలంగా కాపాడుతాయని, గ్రామస్తుల ఐక్యతను, సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, అలాగే ఎమ్మెల్యే నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని,రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యా, ఆరోగ్య రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.



# కాన్పు చేసి.. కడుపులో క్లాత్ మరచి

- కమలాపూర్ ప్రభుత్వాసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం
- తీవ్ర నొప్పితో దవాఖానకు వెళ్లిన బాలింత
- ఆందోళన చేసిన బాధితురాలి కుటుంబసభ్యులు

**కమలాపూర్, (నేటి ఫోకస్న్యూస్)-మే 4:**

కాన్పు చేసి.. కడుపులోనే కాటన్ క్లాత్ మరిచి కుట్లు వేసిన వైద్యుల ఉదంతం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆదివారం రాత్రి వెలుగుచూసింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. బాధితురాలి కథనం ప్రకారం.. మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన వానరాసి తిరుమల డెలివరీ కోసం కమలాపూర్ 30 పడకల ఆసుపత్రిలో గత నెల 27న అడ్మిట్ అయింది. అదే రాత్రి కాన్పు చేసిన వైద్యులు కడుపులోనే క్లాత్ మరిచి కుట్లు వేశారు. ఆసుపత్రి నుంచి మూడు రోజులకు తల్లి బిడ్డ డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లారు. తిరుమలకు కడుపు నొప్పి తీవ్రత పెరగడంతో సీహెచ్సీకి తీసుకెళ్లారు. గమనించిన వైద్య సిబ్బంది (ఏఎన్ఎం) కుట్లు రెండు విడిపోవడంతో కడుపులో నుంచి క్లాత్ను బయటకు తీసింది. పెద్దాసుపత్రి అని వస్తే డాక్టర్లు నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసి కడుపులో క్లాత్ ఉంచారని ఆందోళన చేశారు. ఏం చేసుకుంటారో చేసుకో అని సిబ్బంది బెదిరించినట్లు బాధితులు తెలిపారు. దురుసుగా ప్రవర్తిస్తున్న వారిపై పీఏసీఎస్ డైరెక్టర్ మౌటం రమేశ్బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని బాధితులను సముదాయించారు. రోగిని ఆసుపత్రిలో చేర్చుకుని వైద్యం అందిస్తున్నారు. ఈ విషయమై డాక్టర్ భానుప్రసాద్ను వివరణ కోరగా డెలివరీ చేసి రక్తం బ్లీడింగ్ కాకుండా క్లాత్ పెట్టినట్లు చెప్పారు. గైనకాలజిస్ట్ డెలివరీ చేసినట్లు తెలిపారు.

# ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే సమయం ఆసన్నం

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం, (నేటి ఫోకస్న్యూస్)-మే 4:**



చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెకలతోపాటుగా కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో యశోదా ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం ఏర్పాటుచేసిన కాపు ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపిన సర్వేలో బాగా తప్పులు జరిగాయని అన్నారు. మున్నూరుకాపు, ఇతర బీసీ కులాల జనాభాను 50 లక్షల వరకు తకువ చేసి చూపించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి చైర్మన్ రవీందర్రావు.. ఎంపీ వద్దిరాజును శాలువాతో సతరించి జ్ఞాపికను బహుకరించారు.

# ఐనవోలు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పొన్నాల రాజు

**హనుమకొండ (ఐనవోలు)-(నేటి ఫోకస్న్యూస్)-మే 4:**

ఐనవోలు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పొన్నాల రాజు నియమితు లయ్యారు. మండలంలోని ఒంటి మామిడిపల్లి గ్రామానికి చెందిన పొన్నాల రాజును మండల ప్రధాన కార్యదర్శిగా, అదే విధంగా 34 మందితో బీజేపీ మండల కమిటీని కూడ నియామిస్తు లిస్ట్ ను జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, మండలాధ్యక్షుడు మదాసు ప్రణయ్ శనివారం రిలీజ్ చేశారు. ఈ మేరకు పొన్నాల రాజు మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, మండలాధ్యక్షుడు ప్రణయ్, జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**లింగాల గణపురం-(నేటి ఫోకస్న్యూస్)-మే 4:**


యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని స్వచ్ఛంద సేవకుడు పి.రవి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీని చేపట్టారు. అనంతరం మానవ హారంగా ఏర్పడి..మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతామని యువతచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నేడు యువత మత్తు పదార్థాలకు బానిసలై బతుకులను బుగ్గి చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి చదువులపై దృష్టి లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, ఏదునూరి వీరన్న, కెమిడి వెంకటేశం, రాగల్ల ఉపేందర్, కుంటి రామచందర్, చెన్నూరి మల్లేశం, ఉడుగుల భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితం ప్రజాసేవకు అంకితమవ్వాలి

### –ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరి దేశ జీవితం ఏదో రకంగా ప్రజాసేవకు అంకితమవ్వాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎంపీపీ ఎస్ ఎన్టీఆర్ నగర్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే గులాబ్ రాణి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వదించారు. పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన ఆమె భర్త మాజీ ఎంపీటీసీ దామోదర్ వనపర్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ గత కొంతకాలం క్రితం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా దామోదర్ దంపతులిద్దరికీ ఎమ్మెల్యే మేఘారెడ్డి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# ఛత్తీస్‌ఘడ్‌లో ఫోరెన్సిక్ వైద్య విద్యార్థి ఆత్మహత్య

### –రాయపూర్ ఎయిమ్స్ లో ఫోరెన్సిక్ రెండో సంవత్సరం చదువుతున్న రవికుమార్ యాదవ్
### –మృతదేహాన్ని చూసేందుకు ససేమిరా అన్న పోలీసులు, వైద్యులు
### –పోస్టుమార్టం లోను నిర్లక్ష్యం ప్రదర్శించిన యంత్రాంగం
### –ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో ఆగమేఘాల మీద కదిలిన చత్తీస్గడ్ రాష్ట్ర యంత్రాంగం
### –పుట్టెడు దుఃఖంలో సాయం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి తల్లిదండ్రుల కృతజ్ఞతలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్ ఎయిమ్స్ (ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్) లో ఫోరెన్సిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వనపర్తికి చెందిన విద్యార్థి రవి కుమార్ యాదవ్ శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చిరు ఉద్యోగిగా విధులు నిర్వహించే ఏషమోని రాములు కుమారుడు రవి కుమార్ యాదవ్ రెండేళ్ల క్రితం రాయపూర్ ఎయిమ్స్ లో చదువుకునేందుకు వెళ్లి అక్కడే అద్దె నివాసంలో ఉంటూ కళాశాలలో విద్యనభ్యసిస్తూ



ఉన్నాడు. ప్రేమ వ్యవహారమో, ఇతర కారణాలేంటో తెలియదు కానీ నివాసం ఉంటున్న ఇంట్లో ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు వదిలాడు. ఈ విషయం ఫోరెన్సిక్ కళాశాల నుండి తల్లిదండ్రులకు సమాచారం అందడంతో వారు గుండెలు బాదుకుంటూ కన్నీటి పర్యంతంతో రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేక వాహనంలో ఆదివారం ఉదయం రాయపూర్ చేరుకున్నారు. పుట్టెడు దుఃఖంలో రాజ్యం కాని రాజ్యంలో కొడుకు మృతదేహాన్ని చూసుకునేందుకు ఎంత ప్రయత్నించినా అక్కడి పోలీసులు, వైద్యులు తల్లిదండ్రులకు సహకరించలేదు. ఈ నేపథ్యంలో గుండెలు పగిలేలా రోదించినా అధికారులు కనికరించలేదు. అయ్యో దేవుడా అంటూ కన్న కొడుకు ప్రాణాలు కోల్పోయినా కడసారి చూసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే దుఃఖ సాగరంలో మునిగిపోయిన మృతుడి తల్లిదండ్రులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని ఆయన సన్నిహితుడి ద్వారా సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందిస్తూ అధికార హోదానే కాకుండా తన వ్యక్తిగత పరిచయాలతో అక్కడి పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి విషయమంతా వివరించారు. దీంతో ఐజి స్థాయి పోలీసు ఉన్నతాధికారి సంబంధిత క్రింది స్థాయి పోలీసు అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబ సభ్యులకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. దీంతో వెంటనే పోలీసులతో పాటు వైద్యులు అందుబాటులోకి వచ్చి మృతుడి తల్లిదండ్రులను మార్చ్యూరులోకి తీసుకెళ్లి చూపించారు. ఆ తర్వాత వెంటనే పోస్ట్ మార్టం ప్రక్రియ ముగించి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతోనే తమ కుమారుడిని కడసారి చూపును అతి త్వరగా చూసామని లేదంటే రాజ్యం కాని రాజ్యంలో ఎన్ని ఇబ్బందులు పడాల్సి వచ్చేదోనని తల్లిదండ్రులు పలువురితో వాపోయారు. ఎమ్మెల్యే తీసుకున్న చొరవతో మృతుడి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టాపర్స్ కు శ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ఆశీస్సులు

### –పెంటగాన్ ఇన్ఫో వెబ్ లో విద్యార్థులకు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిచే దివ్య ఆశీస్సులు అందుకున్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పోచా రవీందర్ రెడ్డి కి చెందిన పెంటగాన్ ఇన్ఫో వెబ్ లో విద్యార్థులను ఆదిత్య పరాశ్రీ స్వామి ఆశీర్వదించి ఘన సన్మానం చేశారు. భవిష్యత్తులో మంచి విద్యా బోధన ద్వారా



సమాజానికి గొప్ప సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోచా రవీందర్ రెడ్డి, వనపర్తి జెడ్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురు రాజ్ యాదవ్, ఉపాధ్యాయులు రమాదేవి, తిరుపతి రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ మృతికి ఎమ్మెల్యే సంతాపం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ దివంగత కేజీ మూర్తి సతీమణి భారతి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి భారతి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారుడు మున్సిపల్ ఉద్యోగి కేజీ గౌతమ్ ను ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు.

# మాజీ మార్కెట్ చైర్మన్ కేజీ మూర్తి సతీమణి అనారోగ్యంతో మృతి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ దివంగత కేజీ మూర్తి సతీమణి కేజీ భారతి శనివారం రాత్రి అనారోగ్యంతో తన నివాసంలో మృతి చెందింది. రాజకీయాల్లో యువతకు పెద్దన్న వలె కొనసాగిన స్వర్గీయ కేజీ మూర్తి గుండెపోటుతో మృతి చెంది నేటికి పదేళ్లు అవుతున్నాయి. కేజీ మూర్తి పదవ సంవత్సరీకం చేసుకునేందుకు దూర ప్రాంతాల్లో ఉన్న వారి కుమార్తెలు వనపర్తి లోని సాగర కాలనీలో గల తమ ఇంటికి చేరుకొని తెల్లవారితే తండ్రికి సంవత్సరీక వేడుకలు జరిపే సమయానికి తల్లి ఆకస్మిక మృతి చెందడంతో వారి రోదనలు మిన్నంటాయి. ఆదివారం ఉదయం భారతి మృతివార్త తెలుసుకొని ఎమ్మెల్యే మేఘారెడ్డి తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారతి మృతదేహంపై పుష్పగుచాలు ఉంచి కుటుంబ సభ్యులను సంతాపం వ్యక్తం చేశారు.

# అంబర్ పేట ఇన్ స్పెక్టర్ గా కిరణ్ కుమార్

**నేటి ఫోకస్ న్యూస్ అంబర్ పేట:**



అంబర్ పేట పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా కిరణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

# తెలంగాణలో మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల

**మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ మే 04**

తెలంగాణ లో మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ మహబూబాబాద్ ,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయబడింది. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ కోసం, లింక్‌పై క్లిక్ చేయండి

http://183.82.97.97/mstg/IstYear Admin/Create

ఆన్‌లైన్ దరఖాస్తు సేవ 05 మే 2025 నుండి 20 మే 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుంది మరియు సర్టిఫికెట్ల ధృవీకరణ మరియు ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27 నుండి 31 మే 2025 వరకు పూర్తవుతుంది. సీట్ల కేటాయింపు SSC పబ్లిక్ పరీక్షలలో మెరిట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుంది.

ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత



నోట్‌బుక్‌లు, EAPCET/NEET కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్,

బాలికలకు హాస్టల్ సౌకర్యం, రిటైల్ మరియు & హెల్త్ కేర్ లో వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పని గంటలకు మించి వివిధ సహ-పాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయి.

ఒక ఉన్నత సంస్థలో భాగమయ్యే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నేను సలహా ఇస్తున్నాను.

ఉపేందర్ రావు గండి, ప్రిన్సిపాల్, తెలంగాణ మోడల్ స్కూల్ & మహబూబాబాద్.



# పెద్దమందడి శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

శివాలయంలో నూతనంగా ప్రతిష్టించిన నవగ్రహాలు, నాగదేవతల ప్రతిష్టా సందర్భంగా ఆయన ఆలయాన్ని దర్శించారు.

ఈ సందర్భంగా నవగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను గ్రామ నాయకులతో ఆయన అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గ్రామంలో మాజీ ఎంపీటీసీ చెన్నమ్మ పుల్లయ్య నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఆయన సందర్శించారు.కార్యక్రమంలో భాస్కరశర్మ, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, నాయకులు టైలర్ రవి, రాఘవేందర్, కురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 04:**



శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్ర శర్మ, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దుంపల సమ్మయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చి ప్రజలకు వరంగా అందించిన మహా రుషి భగీరథ మహర్షి అని అన్నారు. కఠోర శ్రమ, పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని అయినా సాధించగలమని నిరూపించిన మహనీయులు శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ , మండల అధ్యక్షుడు దుంపల వేణు సాగర్, మండల ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, నాయకులు కూతురు బుచ్చయ్య, కూతురు కృష్ణయ్య, కూతురు దేవయ్య, కూతురు మహేష్, కూతురు నరేష్, కూతురు సతీష్, కూతురు సందీప్, కూతురు చిన్న వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ఐక్యతకు ప్రతీకలు

## MLA మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గ్రామాల్లో జరుపుకునే పండగలు గ్రామస్తుల మధ్య ఉన్న ఐక్యతను చాటి చెపుతాయనీ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.

పెద్దమందడి మండలం మణిగిళ్ళలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మ, కర్రెమ్మ, మైసమ్మ దేవత, నాభి శిల (బొడ్రాయి) పున:ప్రతిష్ట, గోపురాయి ప్రతిష్ట కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో నిర్మించిన నూతన ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. గ్రామ దేవతకు మహిళలు సమర్పించిన బోనాల కార్యక్రమంలో %మీూా% పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించుకునే గ్రామ దేవతల పండుగల వలన పండగ వాతావరణం నెలకొంటుందని గ్రామస్తుల మధ్యన ఐక్యత నెలకొంటుందని, గ్రామస్తులు



భేదాభిప్రాయాలు లేకుండా ఇలాంటి పండుగలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, కాంగ్రెస్ నాయకులు సాయిచరణ్ రెడ్డి నరసింహారెడ్డి, వెంకటయ్య, వెంకటేష్, రాములు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.